విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 28, ఆగస్టు 2023

రాష్ట్రాన్ని రక్షించండి! దేశాన్ని కాపాడండి!

• సీపీఐ ప్రచార జాత బస్సు యాత్రను జయప్రదం చేయండి..
• సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున

విశాలాంధ్ర బ్యూరో అనంతపురం .. అనంతపురం రూరల్ మండలం సిపిఐ మండల కార్యవర్గం . శాఖ కార్యదర్శుల సమావేశం ఆదివారం జిల్లా కేంద్రంలోని సిపిఐ ప్రధాన కార్యాలయంలో నిర్వహించారు. మండల సహాయ కార్యదర్శి నరేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి మల్లికార్జున ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతరేక పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలు చైతన్య వంతులు కావాలని పిలుపునిచ్చారు.విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ విరమించుకొని ప్రభుత్వ రంగంలో కొనసాగించాలని డిమాండ్ చేశారు.సొంతగనులు కేటాయించి భూ నిర్వాసితులకు ఉద్యోగాలు ఇవ్వాలన్నారు.పోలవరం ప్రాజెక్టు ప్రతిపాదన ఎత్తుతో నీటిని నిల్వలు పెంచాలన్నారు. అమరావతిని రాజధానిగా కొనసాగించి రైతులకు పరిహారం చెల్లించాలన్నారు.ఏపీకి ప్రత్యేక తరగతి హెూదా ఇవ్వాలని ఉత్తరాంధ్ర రాయలసీమ వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ తో పాటు ఇతర జాతీయస్థాయి విద్యవైద్య సదుపాయాలు కల్పించాలన్నారు.యువత, విద్యార్థులు,ఉపాధి కల్పన కోసం నూతన పరిశ్రమల ఏర్పాటుతోపాటు రాష్ట్రంలో ఉన్న ఉద్యోగ ఖాళీలను తక్షణమే భర్తీ చేయాలన్నారు.గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని మరింత విస్తృత పరచాలని 200 ల రోజులు పని దినాలు పెంచి రోజుకు 600 రూపాయలు దినకూలిగా ఇవ్వాలన్నారు. మహిళలు, దళితులు, గిరిజనులు, మైనారిటీలపై జరిగే దాడులను అరికట్టాలన్నారు. అప్పరభద్ర నిర్మాణాన్ని ఆపివేసి రాయలసీమ జిల్లాలను కాపాడాలన్నారు.

మాట్లాడుతున్న సీపీఐ ప్రధాన సహాయ కార్యదర్శి నరేష్

రాయలసీమ, ఉత్తరాంధ్రలో పెండింగ్లో ఉన్న అన్ని రకాల ప్రాజెక్టులను సత్వరమే పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాప్తాడు నియోజకవర్గ కార్యదర్శి రామకృష్ణ,అనంతపురం మండల కార్యదర్శి రమేష్,గారు. రాప్తాడు నియోజకవర్గ సహాయ కార్యదర్శులు నాగరాజు, శ్రీకాంత్,మండల కార్యవర్గ సభ్యులు వెంకట నారాయణ, ఎర్ర పోతున్న, అక్కులన్న, నరసింహులు, గోవింద నాయక్, అప్పి రెడ్డి, వేణుగోపాల్, యుగేందర్ రెడ్డి, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ బస్సుయాత్రను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-కూడేరు: సిపిఐ రాష్ట్ర సమితి బస్సు యాత్రను జయప్రదం చేయాలని కోరుతూ ఆదివారం కూడేరులోని సిపిఐ కార్యాలయం ఆవరణ ముందు గోడపత్రికలు విడుదల చేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి .కేశవరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రాన్ని రక్షించండి ,దేశాన్ని కాపాడండి అనే నినాదంతో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ రామకృష్ణ ఆధ్వర్యంలో బస్సు యాత్రను విశాఖ నుంచి తిరుపతి వరకు ఈ బస్సు యాత్ర కొనసాగుతున్నదన్నారు. దేశంలో, రాష్ట్రంలో కార్మికులకు, కర్షకులకు, రైతులకు వ్యతిరేకంగా అనేక చట్టాలు తీసుకుని రావడం జరుగుతు న్నదని, 750 మంది రైతులు మరణించడానికి కారణమైన కేంద్ర ప్రభుత్వం దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేసే దిశలో అడుగు లేస్తుందన్నారు. మన రాష్ట్రంలోని విశాఖ ఉక్కును ప్రైవేటు పరం చేస్తున్నదని, అందుకే ప్రభుత్వ రంగ సంస్థలు కాపాడడం కోసం, రైతు సమస్యలను పరిష్కరించాలని, కార్మికులను కాపాడాలని ఈ

వాల్‌పోస్టర్లు విడుదల చేస్తున్న నాయకులు

బస్సు యాత్ర సెప్టెంబర్ 4న ఉరవకొండలో రోడ్డుషో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ తాలూకా కార్యదర్శి జె.మల్లికార్జున, సహాయ కార్యదర్శి మనోహర్, సిపిఐ మండల కార్యదర్శి నారాయణమ్మ, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు రమణ, సిపిఐ సీనియర్ నాయకులు ముట్టాల శ్రీరాములు, సిపిఐ మండల సహకారదర్శి మల రాయుడు, కాసింపీరా, ధనరాజ్, కాసిం పాల్గొన్నారు.

ఆరోగ్యకర వాతావరణంలో గ్రామీణ బాలికల అథ్లెటిక్స్

▶ వైఫల్యాలే విజయానికి సోపానాలు...
▶ తల్లిదండ్రులు ఆడపిల్లలను క్రీడల్లో ప్రోత్సహించాలి
▶ జిల్లా కలెక్టర్ యం.గౌతమి

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: ఆరోగ్యకరమైన వాతావరణంలో గ్రామీణ బాలికల అథ్లెటిక్స్ నిర్వహించాలని కలెక్టర్ యం.గౌతమి పేర్కొన్నారు. ఆదివారం రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ (ఆర్డీటీ) స్పోర్ట్ ఫర్ డెవలప్మెంట్ సెక్టార్ ద్వారా నిర్వహిస్తున్న గ్రామీణ బాలికల అథ్లెటిక్స్ - 2023 పోటీల కేంద్ర స్థాయి పోటీలు అనంతపురం క్రీడా గ్రామం (ఏఎస్)లో ప్రారంభించారు. ముందుగా మార్చి ఫాస్ట్ మరియు టార్చ్ రన్ తో కార్యక్రమం మొదలయ్యింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ యం.గౌతమి ముఖ్యఅతిథిగా హాజరుకాగా, ఆర్డీటీ మహిళా సాధికారత డైరెక్టర్ విశా ఫెర్రర్, స్పోర్ట్స్ ఎంపవర్మెంట్ డైరెక్టర్ సాయి కృష్ణ పుల్లారు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గ్రామీణ బాలికల అథ్లెటిక్స్ నిర్వహించడం ఎంతో మంచి పరిణామన్నారు. విద్య, ఆరోగ్యం, హౌసింగ్, గ్రామీణుల్లో నైపుణ్యాలను వెలికి తీయడం లాంటి అనేక రకాల మంచి కార్యక్రమాలను ఆర్డీటీ చేపడుతోందని, ఎన్నో రకాల సేవలు చేస్తోందన్నారు. గ్రామీణ బాలికల అథ్లెటిక్స్ పోటీలలో వివిధ స్థాయిల్లో 3,000 మంది వరకు బాలికలు పోటీ చేయడం జరిగిందని,

అక్కడ గెలిచిన 350 మందిని జిల్లా స్థాయిలో పోటీలకు తీసుకురావడం జరిగిందన్నారు. వారికి మంచి సదుపాయాలను కల్పించారన్నారు. గ్రామీణ బాలికల అథ్లెటిక్స్ పోటీలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. బాలికల పోటీలను ప్రోత్సహించడం గొప్ప విషయమన్నారు. గ్రామీణ బాలికల్లో నైపుణ్యాలను గుర్తించడం, వారికి మంచి శిక్షణ ఇచ్చి ప్రోత్సహించడం, వారిని విజయవంతం చేయడం అనేది ఈ మధ్యకాలంలో గొప్ప మార్పు అన్నారు. బాలికల అథ్లెటిక్స్ పోటీల్లో ఆరోగ్యవంతంగా పోటీపడాలని, అది గెలవడం గురించి కాదని, ఇది ప్రతి క్షణం ప్రయత్నించడం మరియు ఆనందించడం గురించి అని, మీ ఓటమిని కూడా ఆనందించాలని, వైఫల్యాలే ఎప్పుడూ విజయానికి సోపానాలు అన్నారు. బాలికలు భవిష్యత్తులో మరింత ఎత్తుకు ఎదగాలని, వారు ఎంచుకున్న రంగంలో విజయం సాధించాలని కోరుకున్నారు. ప్రతి ఒక్కరూ పోటీల్లో పాల్గొనడం అత్యంత ముఖ్యమని, గెలుపు, ఓటములు సహజమని, ఓటమి రేపటి గెలుపుకి పునాది అని, ఆరోగ్యకరమైన వాతావరణంలో పోటీలు నిర్వహించాలన్నారు. ఆగస్టు 27 నుండి 29 వరకు మూడు రోజులు పాటు క్రీడా పోటీలు జరుగుతాయన్నారు. ఈ సందర్భంగా ఆర్డీటీ మహిళా సాధికారత డైరెక్టర్ విశా ఫెర్రర్ మాట్లాడుతూ ఆడపిల్లలు క్రీడల్లో పాల్గొనడాన్ని ప్రోత్సహించడానికి గ్రామీణ బాలికల అథ్లెటిక్స్ నిర్వహిస్తున్నామన్నారు. తల్లిదండ్రులు, పాఠశాలలు ఆడపిల్లలను క్రీడల్లో పోటీపడేలా ప్రోత్సహించడం మనం చూస్తున్నామని, ఇప్పటికే క్రీడల్లో ఆడపిల్లలు గొప్పగా రాణించడం మనం చూశామని, మరింత మంది బాలికలు క్రీడలలో రాణించడం చూడాలని తమ ఆశిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిటి సిబ్బంది, బాలికలు పాల్గొన్నారు.

నేస్తమా... కుశలమా!

• 2000-2001 పదో తరగతి విద్యార్థుల అపూర్వ కలయిక

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండలంలోని దర్గా హెూన్నూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2000 -2001 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం అపూర్వ కలయిక కార్యక్రమంలో కలుసుకున్నారు. నేస్తమా కుశలమా అంటూ ఒకరికి నొకరు పలకరించుకున్నారు. యోగక్షేమాలు గురించి తెలుసుకున్నారు. ప్రస్తుతం వారు స్థిరపడిన రంగాల గురించి ఒకరినొకరు చెప్పుకుంటూ, తమ సంతోషాన్ని పంచుకున్నారు. ఉపాధ్యాయులు బండయ్య, తిమ్మప్ప, నజీర్ అహ్మద్, వన్నా రెడ్డి, రామక్క, సీనప్ప, రామస్వామి లను మెమెంటో శాలువాలు పూలమాలలతో ఘనంగా సత్కరించారు. బృందా చిత్రాన్ని తీసుకొని తమ జ్ఞాపకాలను పదిలం చేసుకున్నారు. కార్యక్రమం లో సోమేశ్ సోమనాథ్ గౌడ్, రా తింటి వన్నూరు స్వామి, గణేష్, షేక్ షరీఫ్, హుస్సేన్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఏఆర్ ఎస్ఐ షంషేర్ వలీ మృతదేహానికి ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు

గాలిలోకి తుపాకీ పేలుస్తూ నివాళులర్పిస్తున్న పోలీసులు

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: అనంతపురం ఏ.ఆర్ విభాగంలో పని చేస్తున్న ఏ ఆర్ ఎస్ ఐ షంషేర్ వలీ మృతదేహానికి ప్రభుత్వ లాంఛనాలతో ఆదివారం అంత్యక్రియలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావు ఆదేశాల మేరకు జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోకనాథ్, సుధాకర్ రెడ్డి, తేజ్ పాల్ లు వెళ్లి మృతదేహాన్ని సందర్శించి ఆయన భార్య మరియు కుటుంబ సభ్యులను పరామర్శించారు. 1984 సంవత్సరంలో పోలీసుశాఖలో చేరారు. గత కొన్నాళ్లుగా ఈయన అనారోగ్యంతో బాధపడుతున్నాడు. అనంతపురంలోని కిమ్స్ సవీరాలో చికిత్స పొందుతూ నిన్న చనిపోయారు. ఇతని స్వగ్రామమైన యాడికి మండలం వేములపాడు గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాడికి ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి, మృతుడి కుటుంబ సభ్యులు, బంధువులు, తదితరులు పాల్గొన్నారు.

రెగ్యులర్ ఎంపీడీవో ఉన్నట్టా... లేనట్టా?

• శెట్టూరు మండల పరిషత్ కార్యాలయానికి రెగ్యులర్ ఎంపీడీవో కరువు
• అస్తవ్యస్తమైన పాలన

విశాలాంధ్ర-శెట్టూరు: మండల పరిషత్ కార్యాలయానికి రెగ్యులర్ ఎంపీడీవో అధికారి ఉన్నట్టా... లేనట్టా? అన్న సందేహం మండల ప్రజ లకు నెలకొంది. గ్రామ పంచాయతీ అభివృద్ధి, పర్యవేక్షణలు ఇతర అభివృద్ధి పనులు మంజూరు పరిశీలనను ఇతర కార్యక్రమం నిర్వహణకు కీలక బాధ్యతలు ఎంపీడీవో అధికారిదే. కానీ కొన్ని నెలలు నుంచి స్థానిక మండల పరిషత్ కార్యాల యానికి రెగ్యులర్ ఎంపీడీవో లేకపోవడంతో పాలన అస్తవ్యవస్థగా తయారైందని పలు ప్రజా సంఘాలు నాయకులు బహిరంగంగా విమర్శలు చేస్తున్నారు. పదోన్నతో భాగంగా సీకేపల్లి నుంచి బదిలీపై శెట్టూరు రెగ్యులర్ ఎంపీడీవోగా మైథిలి బాధ్యులు చేపట్టిన నెల రోజులకు ఆరోగ్యం, వ్యక్తిగత కారణాలతో సెలవు పెట్టి వెళ్ళిపోయారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఈఓఆర్డీ విధులు నిర్వహిస్తున్న రఘురామారావుని జిల్లా అధికారులు నియమించారు. ఇన్‌ఛార్జి ఎంపీడీఓ బాధ్యతలను అప్పగించారు. ఇన్‌ఛార్జి పాలనతో పరవేక్షణ కొరవడి పరిపాలన అస్తవ్యస్తంగా తయారైందని మండల ప్రజలు బహాటంగా విమ ర్శలు చేస్తున్నారు. మండలానికి రెగ్యులర్ ఎంపీడీఓ అధికారిలేక దాదాపుగా రెండు నెలలు కావొస్తుంది. ప్రస్తుతం ఉన్న ఈఓఆర్డీ రఘు రామా రావుకు ఇన్‌ఛార్జి ఎంపీడీఓ మరియు కుందుర్పి యుఆర్‌డిగా ఇన్‌ఛాఇర్జిగా నియమిం చారు. మండల పరిషత్ కార్యాలయం పూర్తిగా గాడి తప్పినట్లు సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. మండల వ్యాప్తంగా 16 గ్రామ పంచాయతీలో ఐదుగురు డిడిఓ పంచాయతీ సెక్రెటరీ ఉన్నారు. ఒక్కొక్క సెక్రెటరీ రెండు మూడు గ్రామ పంచాయతీలు ఇన్‌ఛార్జి ఇచ్చారు. దీంతో సెక్రెటరీలకు పని ఒత్తిడి పెరిగింది. మండల స్థాయి అధికారులు పర్యవేక్షణ లోపం వలన గ్రామ సచివా లయ వ్యవస్థ పూర్తిగా నీరుకారుస్తున్నారని ప్రజలను విమర్శలు వ్యక్తమవు తున్నారు. సమయ పాలన పాటించకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలు పూర్తిగా ప్రజలకు చేర్చడంలో గ్రామ సచివాల సిబ్బంది పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారు. కొన్ని గ్రామ సచివాల యంలో సంక్షేమ పథకాలు లబ్ధిదారునికి అందా లంటే ముడుపులు చెల్లించక తప్పదని, వివిధ గ్రామాల్లో ప్రజలు లబ్ధిదారులు, విమర్శలు గుప్పిస్తు న్నారు. పాల కులు స్పందించి రెగ్యులర్ ఎంపీడీ వో నియమించాలని, వామపక్ష పార్టీలు నాయకులు ప్రజా సంఘాలు అభిప్రాయ పడుతున్నారు.

విద్యుత్ కోతలతో అల్లాడుతున్న ప్రజలు

విశాలాంధ్ర-శింగనమల: మండల వ్యాప్తంగా విద్యుత్ కోతలతో ప్రజలు అల్లాడుతున్నారు. ఒకపక్క ఉక్కపోత, మరోపక్క దోమలబెడదతో ప్రజలు డెంగీ, మలేరియా, టైఫాయిడ్, కామెర్లు, విష జ్వరాలతో బాధపడు తున్నారు. కరెంట్ ఎప్పుడు ఉంటుందో ఎప్పుడు పోతుందో తెలియ కుండా ఉంది. అప్రకటిత విద్యుత్ అంతరాయంతో ప్రజలు అల్లాడిపోతు న్నారు. వేసవి కంటే అధ్వానంగా ఉక్కపోతలతో అల్లాడుతుంటే దోమల బెడద అధికంగా ఉంది. దోమల వల్ల అనేక అంటువ్యాధులు ప్రబలి పోతున్నాయి. టైఫాయిడ్, డెంగీ, మలేరియా, కామెర్ల వ్యాధులతో విష జ్వరాలతో ప్రజలు అల్లాడుతూ ఆసుపత్రుల పాలవుతున్నారు. ప్రజలు ఎంత ఇబ్బందుల పాలవుతున్నా అధికారులకు చీమకుట్టినట్లు కూడా లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతరాయం లేకుండా సక్రమంగా అందించాలని ప్రజలు కోరుతున్నారు.

ఇద్దరి నిందితులపై పిడి యాక్ట్ ..

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: జిల్లాలో తరుచూ నేరాలకు అలవాటుపడిన ఇద్దరు నిందితులపై పి.డి యాక్టు ప్రయోగం. కడప సెంట్రల్ జైలుకు తరలింపు పి.డి యాక్టు ప్రయోగం వివరాలు షేక్ ఖాజా ఏ కాలు(26)గాంధీ నగర్, తాడిపత్రి టౌన్, అనంతపురం జిల్లా. ఇతను గతంలో జరిగిన పలు కేసులలో నిందితుడిగా ఉన్నాడు. ప్రధానంగా తరుచూ బాడిలీ అఫెన్స్ లకు ఒడిగడుతూ ప్రజా భద్రతకు ముప్పు వాటిల్లే ప్రమాదముంది. పరిమి సోమశేఖర్ నాయుడు ఏ సోము(42)ఆర్.డి.టి. కాలనీ, పుట్లూరు రోడ్డు, తాడిపత్రి పట్టణం ఇతను కూడా పలు బాడిలీ అఫెన్స్ లకు ఒడిగట్టాడు. వివిధ కేసులలో నిందితుడిగా ఉన్నాడు. ఇతని కార్యకలాపాల వల్ల ప్రజాభద్రతకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉండటంతో పి.డి యాక్టు ప్రయోగించారు. జిల్లాలో ఎవరైనా ఇలాంటి నేరాలకు పాల్పడుతూ ప్రజల్ని భయభ్రాంతులకు గురిచేసినా... అశాంతికి గురి చేసినా ఎవర్నీ వదలబోమని జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావు హెచ్చరించారు.

80 శాతం సబ్సిడీపై ప్రత్యమ్నాయ పంటల విత్తనాల పంపిణీ

విశాలాంధ్ర - జేఎన్టీయూఏ: 80 శాతం సబ్సిడీపై ప్రత్యామ్నాయ పంటల విత్తనాల పంపణీలి పంపిణీ చేస్తున్నట్లు జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ ఆదివారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... అనంతపురం జిల్లా లో ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో తక్కువ వర్షపాతం నమోదు అవడం వలన ప్రధాన పంట అయిన వేరుశనగ సాగు 53 శాతం మాత్రమే అయినది. ప్రత్యామ్నాయ పంటల సాగుకు ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేయడం జరిగింది , 80 శాతం సబ్సిడీపై ప్రత్యామ్నాయ పంటల విత్తనాలు పంపిణీ కి అనుమతి ఇవ్వబడింది. అలాగే 1218 క్వింటాళ్ల పెసలు, 11684 క్వింటాళ్ల ఉలవలు, 836 క్వింటాళ్ల అలసందలు మరియు 516 క్వింటాళ్ల కొర్రలు జిల్లాకు కేటాయించడం జరిగింది. ఈ సీజన్లో ఎవరైతే పంటలు వేయలేదో/ప్రత్యామ్నాయ పంటల సాగు చేసే ఆసక్తి కలిగిన రైతులు తమ పరిధిలో ఉన్న రైతు భరోసా కేంద్ర సిబ్బందిని సంప్రదించాలని కోరడమైనది. ఇప్పటికే జిల్లా నందు రైతు భరోసా కేంద్రాలలో ప్రత్యామ్నాయ విత్తనాలు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు.

ప్రజల శ్రేయస్సే ముఖ్యమంత్రి జగన్ లక్ష్యం..

▸ ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు ▸ ప్రభుత్వ విప్ రామచంద్రారెడ్డి .. ▸ సిద్దాపురం తండాలో గడపగడపకు కార్యక్రమం

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: రాష్ట్ర ప్రజల శ్రేయస్సే ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి లక్ష్యమని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని సిద్దాపురం తాండా గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చి ప్రజలకు అందిస్తున్నాడన్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా సచ్చివాలయ వ్యవస్థను తీసుకువచ్చి పట్టణాల్లోను, గ్రామాల్లోను ఇంటింటా వాలంటీర్లు తిరిగి వారి సమస్యను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషిచేశాడని ఆయన పేర్కొన్నారు. రాబోవు ఎన్నికల్లో మరోసారి జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి చేయాలని ప్రజలు బావిస్తున్నారన్నారు. మరోసారి జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయితే అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువవుతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో

తండాలో పర్యటిస్తున్న ప్రభుత్వవిప్ రామచంద్రారెడ్డి

మార్కెట్‌యార్డు ఛైర్మెన్ బోజరాజునాయక్, మండల కన్వీనర్ వన్నూరుస్వామి, వైయస్‌ఆర్‌సిపి జిల్లా ఉపాధ్యక్షులు రాళ్ల తిమ్మారెడ్డి, సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, ఓబుళాపురం మల్లికార్జున, సింగాడి జగదీష్, సర్మస్‌వలీ, సర్పంచ్ రుద్రేష్, సందీప్‌గౌడ, బోయ నాగ, నల్లబండ్లవద్రప్ప, సింగాడి మంజునాథ్, ఎస్సై రంగడు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

యువతీ, యువకులకు ఉద్యోగ అవకాశాలు ..

• సెప్టెంబర్ 2,3న మంగళగిరిలో ఉద్యోగ మేళా
• హాజరుకానున్న 500 పైగా కంపెనీలు..
• బీసీవైపి నాయకుల ఆధ్వర్యంలో కరపత్రాల విడుదల

విశాలాంధ్ర-తాడిపత్రి: పట్టణంలోని బిసివైపి కార్యాలయం వద్ద ఆదివారం బీసీవైపి నాయకుల ఆధ్వర్యంలో యువతీ, యువకులకు ఉద్యోగ అవకాశాల కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత చైతన్య యువజన పార్టీ అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో ఉద్యోగాల మేళాను 500 పైగా కంపెనీలలో 50 వేల ఉద్యోగాలు కల్పించే లక్ష్యంగా రాష్ట్ర నిరుద్యోగ యువతీ యువకులకు అద్భుత అవకాశం కల్పిస్తోందన్నారు. ఎస్.ఎస్.సి, ఇంటర్, ఐటిఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, పీజీ, బీటెక్, ఎంబీఏ, ఎంసీఏ అభ్యర్థులు అర్హులన్నారు. జీతభత్యాలు 13 వేల నుండి లక్ష 50వేల రూపాయల వరకు ఉంటుందన్నారు. సెప్టెంబర్ 2,3, శని, ఆదివారాలలో ఉదయం 9 గంటల నుండి 5 గంటల వరకు విజయవాడ గుంటూరు హైవే మంగళగిరిలోని హ్యాపీ రిసార్ట్స్ ఆపోజిట్ డిజిపి ఆఫీసులో జరుగునని, అదే రోజు ఉద్యోగ నియామక పత్రాలు అందజే స్తారన్నారు. ఈ కార్యక్రమంలో బెడుదూరు డాక్ రాజు యాదవ్, జీకే రాజు యాదవ్, లింగ యాదవ్, బొందల దిన్నె, ఆర్. పుల్లారెడ్డి, తక్కలపల్లి, ఎస్.వెంకటప్ప, జి.నాగార్జున, మధుసూదన్ రెడ్డిలు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా జనసేన కార్యాలయాల ప్రారంభోత్సవం

విశాలాంధ్ర-తాడిపత్రి: నియోజకవర్గంలోని తాడిపత్రి, పెద్దవడు గూరు, పెద్ద పప్పూరు మండలాలలో జనసేన పార్టీ కార్యాలయాల ప్రారంభోత్సవం ఆదివారం జనసైనికుల మధ్య వైభవంగా నిర్వహించారు. కార్యాలయాల ప్రారంభోత్సవానికి నియోజకవర్గ ఇంచార్జ్ కదిరి శ్రీకాంత్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమా లకు ముఖ్యఅతిథిలుగా అనంతపురం జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్, రాష్ట్ర పొలిటికల్ అఫైర్స్ కమిటీ సభ్యులు చిలకం మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర కార్యక్రమాల నిర్వహణ కమిటీ సెక్రటరీ భవాని రవికుమార్, అనంత పురం ఉపాధ్యక్షులు ఈశ్వరయ్య విచ్చేశారు. మొదట పెద్దవడుగూరు మండలంలోని పార్టీ కార్యాలయాన్ని ఆ మండల అధ్యక్షుడు దూద్వలి జన సైనికులతో కలిసి రిబ్బన్ కట్ చేసి కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి కార్యకర్తలతో ముచ్చటించారు. రాబోయే ఎన్నికల కోసం ప్రతి ఒక్కరూ కలసి కష్టపడాలని పార్టీని ప్రజల్లోకి ఏ విధంగా తీసుకెళ్లాలో సూచనలు అందించారు. ఏ సమస్య వచ్చినా పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. అనంతరం పెద్దపప్పూరు మండలం కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం అదే మండలానికి చెందిన జ్యోతి అనే

బాలింత వైద్యుల నిర్లక్ష్యం వల్ల చనిపోయిందని తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించారు. వైద్యుల నిర్లక్ష్యాన్ని వారి కుటుంబ సభ్యుల ద్వారా పూర్తిగా తెలుసుకొని జనసేన పార్టీ తరపున పోరాడుతుందని భరోసా కల్పించారు. తాడిపత్రి చేరుకుని తాడిపత్రి నియోజకవర్గంనకు సంబంధించిన పార్టీ కార్యాలయాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభిం చారు. తాడిపత్రి, యాడికి, పెద్దవడుగూరు, పెద్దపప్పూరు మండలా లకు సంబంధించిన జనసైనికులతో జనసేన నాయకులతో సమావేశాలు నిర్వహించారు.

తెలుగుదేశం పార్టీ కార్యకర్తకు ఘన నివాళి

విశాలాంధ్ర-శింగనమల: మండల పరిధిలోని గురుగుంట్ల గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త హరిజన ఆంజనేయులు అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు ఆయన స్వగృహంలో ఆయన పార్థివదేహానికి నివాళు లర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపి ధైర్యంగా ఉండాలని, మీ కుటుంబానికి తెదేపా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కుటుంబ సభ్యులకు అంత్యక్రియలకు పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బాలన్న, దాసరి గంగాధర్, టి ఎన్ ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బండి పరశు రామ్, బిసి సెల్ పార్లమెంట్ అధికార ప్రతినిధి బండి పరుశురాం, శింగనమల నియోజకవర్గ బిసి సెల్‌అధ్యక్షులు బెస్తనారాయణస్వామి, దైవయత్నం, ప్రసాద్ నాయక్, లింగామయ్య, రత్నమయ్య, వెంకటన్న, దైవయత్నం, శివయ్య, ఓబిలేష్, మారుతీ, గోవిందు, లక్ష్మణ్, పెద్దన్న, మోహన్, భూషణ, అక్కులప్ప, సుధాకర్, లక్ష్మన్న పాల్గొన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి

www.visalaandhra.com

కర్నూలు, సోమవారం 28, ఆగస్టు 2023

ఎండుతున్న వేరుశనగ పంట

▶ ముఖం చాటేసిన వరుణుడు ▶ఆందోళనలో అన్నదాత

▶ ఎకరాకు రూ.30 నష్టపరిహారం ఇవ్వాలని వేడుకోలు

విశాలాంధ్ర-ఎన్పీ కుంట: ఖరీఫ్ సీజన్‌లో వర్షాధారంగా సాగు చేసిన వేరుశనగ పంట ఎండిపోతుండడంతో ఆకాశం వైపు చూస్తూ అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. పంట సాగు చేసిన నాటి నుంచి నేటి వరకు తీవ్రమైన వర్షాబావ పరిస్థితుల వలన రైతులు దిక్కు తోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. సాగు కోసం ఆలీ పుస్తెలను తాకట్టుగా పెట్టి వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి రేయింబవళ్లు శ్రమించినా ఫలితం లేదని రైతులు కన్నీరుగా , మున్నీరుగా విలపిస్తున్నారు. వేరుశనగ పంట సాగు కోసం ఎకరాకు రూ. 40 వేలకు పైగా పెట్టుబడులు పెట్టి పంట సాగు చేస్తే పంట సాగుకు పెడితే పెట్టుబడి సైతం చేతికంది వచ్చే పరిస్థితి. ప్రభుత్వం వేరుశనగ సాగు రైతులకు మొండిచేయి చూపుతోంది. మండల వ్యాప్తంగా ఈ ఏడాది ఎక్కువ సంఖ్యలో రైతులు వేరుశనగ సాగు చేయడానికి ముందుకు వచ్చారని, అయితే పంట సాగుకు అనుకూలించిన వాతావరణం తరువాత వరుణ దేవుడు అమాంతం కరువు కావడంతో పంటలన్నీ ఎండిపోతున్నాయి. ఇంటికి వస్తే అప్పుల వాళ్ళ వేధింపులు తట్టుకోలేమని పొలాల వద్దే ఉంటున్నారు. ప్రభుత్వం ఎకరాకు రూ.30 వేలు అందించి ఆదుకోవాలని మండల సిపిఐ కార్యదర్శి వంకమద్ది జీ. రమణ, సిపిఐ రాష్ట్ర రైతు సంఘం కమిటీ సభ్యులు సూర్యనారాయణ రెడ్డి లు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం వెంటనే రైతులను అన్ని విధాల ఆదుకోవాలని వారు ఈ సందర్భంగా కోరారు.

రాష్ట్రాన్ని రక్షించండి.. దేశాన్ని కాపాడండి

- సీపీఐ బస్సు యాత్ర గోడపత్రికల విడుదల

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ పట్టణలో ఆదివారం సిపిఐ డివిజన్ కార్యదర్శి శ్రీరాముల నేతృత్వంలో రాష్ట్రాన్ని రక్షించండి దేశాన్ని కాపాడండి అనే నినాదంతో ఈ నెల 17వ తేదీ నుంచి సెప్టెంబరు 8వ తేదీ వరకు చేపట్టిన సిపిఐ బస్సు యాత్ర గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాత్ర విశాఖ నుండి తిరుపతి వరకు యాత్ర కొనసాగుతుందని, సెప్టెంబర్ 5వ తేదీ కదిరిలో జరుగు బస్సు యాత్రను పెనుకొండ, మడకశిర, హిందూపురం ఈ ప్రాంతం నుంచి అత్యధికంగా ప్రజల తరలివచ్చి జరుగు బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్రంలో, దేశంలో ప్రభుత్వాలు అనుసరిస్తున్న తప్పుడు విధానాల వల్ల ప్రజలు నష్టపోతున్న విధానాన్ని తెలియజేస్తూ ఈ యాత్ర కొనసాగుతుందని కోరారు. రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి, వైఎస్ఆర్సిపి నాయకులు దోచుకుంటున్నారని, రాష్ట్రాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడి మీద ఉందన్నారు. అక్రమ సంపాదన కోసం ప్రకృతి వనరులు కూడా వదలడం లేదని, ధరలు మండిపోతున్నా యని, కేంద్ర ప్రభుత్వం ఏమి చేస్తున్నా ముఖ్యమంత్రి ప్రశ్నించడం లేదని, జగన్మోహన్ రెడ్డి అక్రమ కేసులలో బైల్ కోసం కేసుల కొట్టివేత కోసం నరేంద్ర మోడీ దగ్గర మోకాలు అడ్డుతున్నారని, నరేంద్ర మోడీ పేద ప్రజల పట్ల చాలా వివక్షత చూపుతూ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ వలన కార్పొరేట్ వ్యక్తులను పెంచి పోషిస్తున్నాడని, దేశంలో పేదరికం నానాటికి పెరిగిపోతున్నందున ప్రజలు మేల్కొల్పిన అవసరం ఉన్నదని, అందువలన సిపిఐ పార్టీ ఈ బస్సు యాత్ర ద్వారా రాష్ట్రంలో దేశంలో జరుగుతున్న పరిణామాలను వివరిస్తూ యాత్ర కొనసాగుతోందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు వెంకటరాముడు, కిష్టప్ప, వెంకటేశులు, నరసింహమూర్తి, వెంకటగిరి పాలెం కిష్టప్ప, నరసింహమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

2న మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర -బత్తలపల్లి: వచ్చేనెల 2వ తేదీన మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సౌజన్య కుమారి ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ బగ్గిరి త్రివేణి అధ్యక్షతన సమావేశం జరుగుతుందని కావున మండలంలోని అన్ని శాఖ అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు, ఇతర ప్రజా ప్రతినిధులు, పాత్రికేయులు అందరూ కూడా హాజరుకావాలని కోరారు. అయితే మండల స్థాయి అధికారులు మండలంలోని సమస్యలపై ప్రణాళికలతో సిద్ధంగా రావాలని సూచించారు. మండలంలో సమస్యలు ఏవైనా ఉంటే సర్వసభ్య సమావేశం దృష్టికి తీసుకురావాలన్నారు.

పదవీ విరమణ చేసిన జేసీకి సన్మానం

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ మండలంలో తాహసిల్దార్ గాను , జాయింట్ కలెక్టర్‌గా పనిచేసి పదవీవిరమణ చేసి స్థిరపడిన వ్యక్తికి ఆదివారం పెనుకొండలోని బహుజన చైతన్య వేదిక వ్యవస్థాపకులు హైకోర్టు న్యాయవాది శివరామకృష్ణ ఆధ్వర్యంలో రహదారులు భవనాలు అతిథి గృహమునందు ఆయనకు ఘనంగా సన్మానించారు. ఆయన తాహసిల్దార్ గా పని చేసినప్పుడు ఎంతోమంది బడుగు బలహీన వర్గాలకు రెవెన్యూ సమస్యలు తీర్చి అందరివాడిగా పేరు పొందాడని, ఈ ప్రాంతంలో ఆయన యొక్క సేవలను వినియోగించుకున్న వ్యక్తులు ఆయనను గుర్తించుకొని సన్మానించడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, దళిత సంఘం నాయకులు ఇతరులు పాల్గొన్నారు.

104 మంకీబాత్ కార్యక్రమాన్ని వీక్షించిన భాజపా నాయకులు

విశాలాంధ్ర - అగళి : ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నిర్వహించిన 104 మంకీ బాత్ కార్యక్రమాన్ని ఆదివారం పట్టణం లోని సుకన్య ఆసుపత్రి లో కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ యస్.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో వీక్షించారు. ఇందులో భాగంగా ప్రజలతో నిత్యం సంభాషిస్తూ జన హృదయాలను గెలుచుకోవాలనే తలంపుతో ప్రధాని మోదీ 2014 అక్టోబర్ 3 న చేపట్టిన ఈ బృహత్కర కార్యక్రమం నేటికీ 104 వ ఎపిసోడ్ ను పూర్తి చేసుకొందని కిసాన్ మోర్చా రాయలసీమ ఇంచార్జ్ చంద్రశేఖర్ తెలిపారు. రాష్ట్ర కిసాన్ మోర్చా రైతులతో కలిసి మంకీ బాత్ కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కె.వి.ఆర్ గుప్తా, మండల అధ్యక్షులు నాగరాజు, మడకశిర రూరల్ మండల్ అధ్యక్షులు నాగరాజు, ప్రధాన కార్యదర్శి సుబ్బరాయుడు, ఎస్ సి మోర్చా మండల అధ్యక్షులు మఠం లక్ష్మి నారాయణ, నారాయణప్ప, తిప్పన్న, శివరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

810 మంది చిన్ని కృష్ణులతో తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్

మానస నృత్య కళాకేంద్రం అధ్యక్షురాలు, నాట్యాచార్యులు-మానస

సర్టిఫికెట్లను అందుకుంటున్న చిన్నారులు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని కొత్తపేట లోగల ఎస్సిసిఎస్ మున్సిపల్ బాలుర ఉన్నత పాఠశాలలో సెప్టెంబర్ ఆరవ తేదీ సాయంత్రం ఐదు గంటలకు కృష్ణాష్టమి వేడుకల సందర్భంగా 810 మంది చిన్ని కృష్ణులతో తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మానస నృత్య కళాకేంద్రం అధ్యక్షురాలు, నాట్యాచార్యులు మానస తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం వారి స్వగృహంలో చిన్నారులతో కరపత్రాలను విడుదల చేయించారు. అనంతరం మానస మాట్లాడుతూ ఈ తెలుగు బుక్ ఆఫ్ రికార్డుకు ఆసక్తి గల చిన్నారులు రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఇప్పటికే ఈ కృష్ణాష్టమి వేడుకల సందర్భంగా రిజిస్ట్రేషన్ కు మంచి స్పందన రావడం పట్ల వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ నిర్వహణ మానస నృత్య కళా కేంద్రం వారిచే జరుగుతుందని తెలిపారు. మన భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలను మరింత విస్తృతం పరుచుటకే ఈ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. సెప్టెంబర్ 6న జరగబోయే ఈ కార్యక్రమ వేడుకల్లో ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

డ్రాప్ అవుట్ లేకుండా చర్య తీసుకోండి

● డీఐఈఓ రఘునాథరెడ్డి

విశాలాంధ్ర-ధర్మవరం: జిల్లాలో ఎక్కడా కూడా డ్రాప్ అవుట్ లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని డిఐఈఓ రఘునాథరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పదవ తరగతి పాసైన ప్రతి విద్యార్థి ఇంటర్మీడియట్‌లో చేరాడా ? పాలిటెక్నిక్ కాలేజీలో చేరాడా? ఐటిఐలో చేరాడా? అనే సమాచారాన్ని మండలంలోని ఎంపీడీవోలు వెంటనే తెలియజేయాలని తెలిపారు. అంతే కాకుండా ఈ జిల్లా నుంచి ఇతర జిల్లాలలో కూడా చేరి ఉంటే ఆ సమాచారాన్ని కూడా వెంటనే నమోదు చేసి నూరు శాతం హాజర్ సాధించాలని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి విద్యార్థి కూడా కళాశాలకు తప్పని సరిగా వెళ్లే విధంగా సచివాలయ సిబ్బంది సహాయ సహకారా లను అందించాలని కోరారు.

ప్రతి పేదవాడికి వైద్యం, మందులు అందించడమే లక్ష్యం..

▶శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయ అభివృద్ధి సంఘం కమిటీ

విశాలాంధ్ర-ధర్మవరం: ప్రతి పేదవానికి వైద్యంతో పాటు ఉచితంగా మందులు పంపిణీ చేయడమే మా ధ్యేయమని శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయ అభివృద్ధి సంఘం అధ్యక్షులు బి. వెంకటరమణ, క్యాంపు చైర్మన్ దాసరి వెంకటేశులు (చిట్టి) పేర్కొన్నారు. పట్టణంలోని తొగట వీధిలో గల శ్రీ శాంత కళా చౌడేశ్వరి దేవి ఆలయంలో ప్రముఖ డాక్టర్లచే 90వ ఉచిత వైద్య చికిత్స శిబిరం విజయవంతంగా నిర్వహించారు. బిపి, షుగర్ పరీక్షల తో పాటు నిష్ణాతులైన వైద్యులచే వైద్య చికిత్సలను కూడా అందించారు. శిబిర దాతలుగా కీర్తిశేషులు రెడ్డిపల్లి సుబ్బమ్మ, కీర్తిశేషులు రెడ్డిపల్లి రామప్ప, జ్ఞాపకార్థం వీరి కుమారుడు రామచంద్ర, రాజేశ్వరి, సాయి మనోజులు వ్యవహరించడం జరిగిందని, వీరికి దేవాలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించి, కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రముఖ వైద్యులు వివేక్ కుళ్లాయప్ప (దంత వైద్యులు), డాక్టర్ వెంకటేశ్వర్లు (చిన్న పిల్లల వైద్య నిపుణులు), పి లతా శ్రీ, ఎం.నాగప్రసాద్‌లు ఎంతో సమన్వయంతో రోగులకు మంచి వైద్య చికిత్సలను అందించడంతో పాటు, ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలను వివచారు. 192 మంది రోగులకు వైద్య చికిత్సలతో పాటు దాతల ద్వారా ఒక నెలకు సరిపడు మందుల పంపిణీ చేయడం సంతోషాన్ని ఇచ్చిందని వారు తెలిపారు. కార్యక్రమంలో రాధాకృష్ణ, మామిళ్ళ అశ్వత నారాయణ, డాక్టర్ వినయ్, బండి నాగరాజు, కాచర్ల నారాయణస్వామి, విజయ్, గుద్దిటి జ్ఞానప్ప, మేకల శివయ్య, పెద్దకోట్ల భాస్కర్, పెద్దకోట్ల విజయ్, కాచర్ల నారాయణస్వామి, ఆదినారాయణ పాల్గొన్నారు.

రక్తదాతల వద్దకే ఇండియన్ రెడ్‌క్రాస్ వాహనం

● అందరూ సద్వినియోగం చేసుకోవాలి..

విశాలాంధ్ర-ధర్మవరం: రక్త దాతల వద్దకే ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వాహనం రావడం శుభ పరిణామమని శ్రీ సత్య సాయి జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ ఓలా ప్రభాకర్, ధర్మవరం పట్టణ చైర్మన్ డాక్టర్ నరసింహులు, వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, కార్యదర్శి శివయ్య, కోశాధికారి డాక్టర్ సత్య నిర్ధారన్ పేర్కొన్నారు. తొలుత ఈ వాహనాన్ని శ్రీ సత్య సాయి జిల్లా వైస్ చైర్మన్ పోలా ప్రభాకర్ ప్రారంభించగా, యువర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఒకరు, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి తోపాటు వారి కుమారుడు కూడా రక్తదానం చేసి ప్రారంభించారు. అనంతరం మెహర్ బాబా సెంటరు, కళా జ్యోతి, కదిరి గేటు తదితర ప్రధాన కూడలి వద్ద ఈ సంచార వాహనంలో ఎంతోమంది రక్షధానాన్ని అందించారు. ఈ సందర్భంగా పోలా ప్రభాకర్ డాక్టర్, నరసింహులు, నరేందర్ రెడ్డి శివయ్య, డాక్టర్ సత్య నిర్ధారణలు మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్లో ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థ ప్రాధాన్యత వివరించారు. ప్రభుత్వం చిత్తూరుకు, అనంతపురం పుట్టపర్తి ఉమ్మడి జిల్లాలకు రెండు వాహనాలను పంపిందని, గ్రామీణ ప్రాంతాలలో 30 మంది పట్టణ ప్రాంతాలలో 50 మంది రక్త దాతలు ఉంటే నేరుగా ఈ వాహనం అక్కడకు చేరుకుంటుందని తెలిపారు. ఈ సంచార వాహనంలో రక్తం సేకరించి ఆపదలో ఉన్నవారిక రక్తం అందిస్తామన్నారు. కార్యక్రమం లో పట్టణ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కార్యదర్శి శివయ్య, కోశాధికారి డాక్టర్ సత్య నిర్ధారన్, యువర్ ఫౌండేషన్ అధ్యక్షులు వై కే శ్రీనివాసులు, కార్యదర్శి సుకుమార్, ఇండియన్ రెడ్ క్రాస్ వాహన సిబ్బంది వన్నూరు స్వామి, శ్రీకాంత్, రఘువీర్, భాస్కర్, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

పేర్లు వేరైనా భగవంతుడు ఒక్కడే..

● ప్రేమను పెంచినప్పుడే సమాజంలో గుర్తింపు

● ప్రవచనకర్త మెహరీషా

విశాలాంధ్ర-ధర్మవరం: పేర్లు వేరైనా భగవంతుడు ఒక్కడేనని అతన్ని మాత్రమే అందరూ ప్రార్థనలు చేస్తారని మెహరిష తన ప్రవచనాల్లో తెలిపారు. ఆదివారం పట్టణంలోని మెహర్ బాబా సెంటర్లో సుజాత ఆధ్వర్యంలో ప్రవచనాల కార్యక్రమాలో ముఖ్యఅతిథిగా చెన్నై నుంచి మెహరీషా హాజరైనారు. అనంతరం మెహరీషా మాట్లాడుతూ మానవుని భగవంతునిగా తయారు చేసుకోవాలని, కోరికలు తగ్గించి, ప్రేమను పెంచినప్పుడే సమాజంలో మంచి గుర్తింపు, మనశ్శాంతి ఉంటుందని తెలిపారు. ప్రతి మనిషి సేవాభావం, భక్తి భావము పెంపొందించుకోవాలని తెలిపారు. మనిషికి శాశ్వతమైనది ఒక్క భగవంతుడేనని తెలిపారు. మెహర్ బాబా గీతాలను అలపించారు. అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మోహన్‌దాస్ కృష్ణ గిర్రాజు శశిధర్ పాలెం వెంకటేష్ రంగన్న సరస్వతితో పాటు కదిరి, అనంతపురం, హిందూపురం నుండి మెహర్ బాబా , తదితరులు పాల్గొన్నారు.

సత్యసాయి తాగునీటి కార్మికులకు జీతాలు చెల్లించాలి

▶ కుటుంబాలను పోషించుకోలేక తీవ్ర అవస్థల్లో మగ్గుతున్న కార్మికులు .. ▶ ప్రభుత్వం ఆదుకోవాలి

▶ మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి

విశాలాంధ్ర-పుట్టపర్తి : శ్రీ సత్య సాయి తాగునీటి కార్మికులకు వెంటనే జీతాలు చెల్లించాలని మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం అయన ఓ ప్రకటన విడుదల చేస్తూ అనంతపురం జిల్లాలో దాదాపు వెయ్యి గ్రామాలు పై చిలుకులోని పది లక్షలు మందికి పరిశుభ్రమైన తాగు నీరు అందివ్వాలని భగవాన్ సత్యసాయి బాబా వారు ఒక బృహత్తరమైన ఉద్దేశంతో శ్రీ సత్య సాయి నీటి సరఫరా పథకాన్ని ప్రారంభించారన్నారు. వైసీపి ప్రభుత్వం ఆ పథకాన్ని మొత్తం నిర్వీర్యం చేశారని మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. నీటి సరఫరా వ్యవస్థలో 572 మంది కార్మికులు పని చేస్తున్నారని, గతంలో తెదేపా అధికారంలో ఉన్నపుడు ఈ వ్యవస్థను ఎల్అండ్‌టీ సంస్థకు ఇవ్వడం వల్ల కార్మికుల జీతాలు సక్రమంగా అందేవని, ప్రజలకు కూడా తాగు నీరు సరఫరా సక్రమంగా చేసేవారన్నారు. వైసీపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మొదటి నుంచి ఈ పథకానికి అవాంతరాలే అని, గతంలో కూడా జీతాలు ఇవ్వలేదు అని పోరాటాలు చేస్తే జీతాలు చెల్లించారు.. ప్రస్తుతం 5 నెలులుగా వాళ్లకు జీతాలు అందడం లేదని, పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత లేదని, ఈ నీటి సరఫరా వ్యవస్థలో పని చేస్తూ ఎవరైనా ప్రమాదంలో మరణిస్తే తిరిగి వారి కుటుంబంలోనే ఉద్యోగం ఇవ్వాలని కోరారు. కార్మికులు జీతాలు అందక కుటుంబాలను పోషించుకోలేక అనేక రకాల అవస్థలు పడుతున్నారన్నారు. 5 నెలలు జీతాలు వెంటనే ఇవ్వాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని కోరారు.

ఆలయానికి కౌన్సిలర్ రాజారెడ్డి విరాళం

విశాలాంధ్ర-ధర్మవరం : మండలంలోని బసంపల్లి ఆంజనేయ స్వామి దేవాలయ అభివృద్ధి గాను పట్టణంలోని 27వ వార్డు కౌన్సిలర్ డోలా రాజారెడ్డి, సింగిల్ విండో చైర్పర్సన్ డోలా రామచంద్ర రెడ్డిలు తమవంతుగా రూ.13వేల నగదును ఆలయ కమిటీ వారికి విరాళంగా అందజేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు డోలా బ్రదర్స్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ ప్రత్యేక పూజలు చేయించారు. దాతలు మాట్లా డుతూ ప్రతి మనిషి తనకున్న దానిలో దాన సేవ గుణం అలవర్చు కోవాలని, అప్పుడే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందన్నారు.

బాంబు పేలి.. పాడి ఆవు మృతి..

▶ అడవి పందులను వేటాడేందుకు బాంబు పెట్టినట్లుగా అనుమానం..

విశాలాంధ్ర-చిలమత్తూరు: మండలం పరిధిలోని దేమకేతేపల్లి ఎస్సీ కాలనీకి చెందిన ఎస్.నరసింహప్ప ఆవు పేలుడు పదార్థాన్ని నోటితో కొరకడంతో పేలుడు సంభవించి మృతి చెందిన ఘటన ఆదివారం చోటు చేసుకుంది.పాడి రైతు,కాలనీ వాసులు తెలిపిన వివరాలు కోసం దేమకేతేపల్లి ప్రాంతంలో పచ్చిక బయల్లో అడవి పందులను వేటాడేందుకు గుర్తు తెలియని దుండగులు పెట్టిన కేపులతో ఈ ప్రమాదం చోటు చేసుకున్నట్లు తెలిపారు.నరసింహప్ప దాదాపు 75 వేల రూపాయలు వెచ్చించి ఆవును కొనుగోలు చేశానని, పూటకు 10 లీటర్లు పాలు ఇచ్చేదని అన్నాడు. జీవనోపాధి కోల్పోయాను.. ప్రభుత్వం తనను ఆదుకోవాలని కోరారు.

వైఎస్సార్ మెమోరియల్ క్రికెట్ టోర్నీ ప్రారంభం

విశాలాంధ్ర-తలుపుల: స్థానిక మేజర్ పంచాయతీలో వైఎస్సార్సిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ బత్తల హరి ప్రసాద్, డాక్టర్ బత్తల వెంకట రమణ ఆధ్వర్యంలో కదిరి నియోజకవర్గం వ్యాప్తంగా నిర్వహిస్తున్న వైఎస్సార్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ని తలుపుల మండలంలో ఎమ్మెల్సీ కల్పలత రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించినారు. క్రీడా స్ఫూర్తిని యువతలో పెంపొందించడానికి ఈ టోర్నీ నిర్వహిస్తున్నట్లు డాక్టర్ బత్తల వెంకట రమణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కులశేకర్ రెడ్డి, సూర్యనారయణ రెడ్డి, కదిరి అధ్యక్షులు బాహుద్దీన్, వై.సి.పీ జాకీర్, న్యామద్, ఎంపిపీ రఫిక్ నాయక్, ఉప సర్పంచ్ డీకే బాబు, ఫయాజ్, ప్రభువర్ధన్, శ్రీనాథ్, హరి, మౌళ, రామయ్య, శ్రీనివాసులు, పవన్, కృష్ణా రెడ్డి, క్రికెట్ టీం క్యాప్టన్లు కళ్యాణ్, సాయి, వేణు, కరీముల్లా, హరి, సిద్ధిక్, అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

తెలుగు భాష దినోత్సవ వేడుకలను జయప్రదం చేయండి

● కళాజ్యోతి కార్యదర్శి బి.రామకృష్ణ

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని కళాజ్యోతిలో ఈనెల 29వ తేదీ మంగళవారం సాయంత్రం 6:30 గంటలకు కళాజ్యోతి ప్రాంగణంలో తెలుగు భాషా దినోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నట్లు కళాజ్యోతి కార్యదర్శి బాలగొండ్ల రామకృష్ణ, కార్యవర్గ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా వారు ఆదివారం ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా కళాజ్యోతి అధ్యక్షుడు కుంట మల నారాయణ, ముఖ్య అతిథి ప్రధాన వ్యక్తగా విశ్రాంత తెలుగు ఉపన్యాసకులు తెలుగు భాషా సంరక్షణ సమితి అధ్యక్షులు బి. నారాయణ హాజరవుతున్నట్లు వారు తెలిపారు. తదుపరి భారత యువ కళా రత్న హైదరాబాద్ రవితే మిమిక్రీ కార్యక్రమము కూడా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. కావున ఈ తెలుగు భాషా దినోత్సవం వేడుకలకు అధిక సంఖ్యలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని వారు తెలిపారు.

ఆర్టీసీ బస్సు, ద్విచక్ర వాహనం ఢీకొని

● ఒకరి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-ముదిగుబ్బ: ముదిగుబ్బ మండలంలోని దొరిగల్లుఘాట్ రోడ్డు సమీపంలో ఆర్టీసీ బస్సు ద్విచక్రవాహనం ఢీకొని ఒకరికి తీవ్ర గాయాలు అయినట్టు స్థానికులు తెలిపారు. పులివెందులవైపు నుండి ముదిగుబ్బ వైపుకు ఆర్టీసీ బస్సు వెళ్తుండగా దొరిగల్లు వైపు నుండి పులివెందుల వైపుకు నల్లగొండోరు పల్లి గ్రామానికి చెందిన మునేంద్ర నాయుడు(50) 'ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ఢీకొంది. ఈ ప్రమాదంలో అతనికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు, పోలీసులు హుటాహుటిన 108 వాహనంలో అనంతపురంలోని ఒక ప్రవేట్ ఆస్పత్రికి తరలించారు. ఘటన స్థలాన్ని ముదిగుబ్బ పోలీసులు పరిశీలించారు. ఏఎస్సై మస్తాన్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రతి ఒక్కరూ సమాజసేవ అలవర్చుకోవాలి

● రోటరీ క్లబ్ అధ్యక్షులు జయసింహ, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కలవల మురళీధర్

విశాలాంధ్ర-ధర్మవరం: ప్రతి ఒక్కరూ సమాజ సేవలు అలవర్చుకున్నప్పుడే సుఖవంతమైన జీవితం లభిస్తుందని రోటరీ క్లబ్ అధ్యక్షులు జయ సింహా, కార్యదర్శి నాగభూషణ, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కలవల మురళీధర్, కార్యదర్శి కాకుమాని విద్యాసాగర్ తెలిపారు. పట్టణంలోని తేరు బజారులో గల ఆర్యవైశ్య కొత్త సత్రంలో ఆదివారం రోటరీ క్లబ్, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఉచిత మెగా హెల్త్ క్యాంపును విజయవంతంగా నిర్వహించారు. అనంతరం కలవల మురళీధర్, జయసింహ మాట్లాడుతూ ఈ శిబిరానికి నిష్ణాతులైన వైద్యులు సూర్యనారాయణ రెడ్డి- జనరల్ ఫిజీషియన్, ఎస్ వి కే ప్రసాద్ రెడ్డి- ఇఎన్టి స్పెషలిస్ట్, కె. వెంకటరెడ్డి చిన్నపిల్లల నిపుణులు, కే. కుల్లాయప్ప- జనరల్ ఫిజీషియన్, ఎస్. కిరణ్ సివిల్ అసిస్టెంట్ సర్జన్, ఎస్ డి మహేష్ -పేడి ఆర్టీసియన్, డాక్టర్ సురేఖ డెంటల్ సర్జన్ లు పాల్గొని రోగులకు వైద్య చికిత్సలను అందించారన్నారు. అనంతరం ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారన్నారు. 107 మంది రోగులకు ఉచితంగా మందులు కూడా పంపిణీ చేశారని తెలిపారు. తదుపరి వైద్యులందరినీ కూడా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ కోశాధికారి సుదర్శన్ గుప్తా, నరేందర్ రెడ్డి, ఆర్యవైశ్య సంఘం కోశాధికారి- ఓ వి. ప్రసాద్, ఎక్కిల నాగరాజు, వేణుగోపాల్, మెగా గోపి, పిన్ను సుబ్రహ్మణ్యం, రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షులు కృష్ణమూర్తి, కొండయ్య, శివయ్య, మనోహర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.